మీ గళం.. మా కలం..!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం


Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :124 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 30-09-2024 పేజీలు :4 వెల : 2రూ

# ఆ మార్గంలో రోడ్డు విస్తరణ..

## ఇక ట్రాఫిక్ కష్టాలు తీరినట్టే.. రయ్యిమంటూ దూసుకెళ్లిపోవటమే..!

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ విశ్వనగరంగా మారుతున్న క్రమంలో.. పెరిగిపోతున్న జనాభాకు అనుగణంగా రవాణా వ్యవస్థను ప్రభుత్వాలు అంతకంతకూ మెరుగుపరుస్తూ వస్తున్నాయి. ఎంత మెరుగుపరిచినా.. ట్రాఫిక్ కష్టాలు మాత్రం వెంటాడుతూనే ఉన్నాయి. అయితే.. ఈ ట్రాఫిక్ సమస్య కేవలం నగరంలోపలే కాదు.. నగర శివారుల్లోనూ ఉండటం గమనార్హం. ఎందుకంటే.. శివారు ప్రాంతాలు కూడా అంతకంతకూ అభివృద్ధి చెందుతూనే ఉన్నాయి. శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న ప్రాంతాల్లో పటాన్‌చెరు- సంగారెడ్డి కారిడార్ కూడా ఉంది. ఈ మార్గంలో.. రియల్ ఎస్టేట్ జహీరాబాద్ వరకు విస్తరించటంతో.. ట్రాఫిక్ సమస్య ఇక్కడ కూడా మొదలైంది. దీంతో.. రోడ్ల విస్తరణ, ఫ్లైఓవర్లు, అండర్ పాసులు ఇలా రకరకాల మార్గాల్లో రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా.. మియాపూర్ నుంచి పటాన్ చెరు వరకు పెద్దపెద్దగా షాపింగ్ మాల్స్ అందుబాటులోకి రావడంతో పాటు ఐటీ కారిడార్‌కు కూడా లింక్ ఉండడంతో ఈ ప్రాంతంలో రోజు రోజుకు ట్రాఫిక్ సమస్య పెరిగిపోతోంది. ఫలితంగా.. మియాపూర్ మీదుగా సంగారెడ్డి వెళ్తున్న వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తప్పటం లేదు. అయితే.. ఈ మార్గంలో తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు.. అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఈ క్రమంలోనే మియాపూర్ నుంచి సంగారెడ్డి కూడలి (పోతిరెడ్డిపల్లి చౌరస్తా) వరకు ప్రస్తుతం 4 వరుసలుగా ఉన్న రోడ్డును 6 వరుసలుగా 60 మీటర్లకు విస్తరించే పనులను ప్రారంభించారు. 31 కిలోమీటర్ల పొడవు ఉన్న ఈ రోడ్డు



విస్తరణకు 1400 కోట్ల రూపాయలు ఖర్చవనుంది. అయితే.. ఇందులో రోడ్డు నిర్మాణ పనులకు వెయ్యి కోట్లు ఖర్చవుతుండగా.. భూసేకరణ పరిహారానికి 400 కోట్లు ఖర్చు కానున్నట్టు అధికారులు తెలిపారు. అయితే.. ఇప్పుడు విస్తరణ చేస్తున్న 60 మీటర్లతో పాటు సర్వీసు రోడ్డు కలుపుకుంటే మొత్తం 200 మీటర్లు కానుంది. దీంతో.. హైదరాబాద్ నగరంలో విశాలంగా ఉన్న ప్రధాన రహదారి ఇదే కానుంది. మరోవైపు ఈ రోడ్డులో వాహనాలకు క్రాసింగ్ రోడ్లతో ఇబ్బంది లేకుండా కొన్ని చోట్ల ఫ్లైఓవర్లను కూడా నిర్మించనుండటం గమనార్హం. బీహెచ్ఈఎల్‌తో పాటు పటాన్‌చెరు, ఇస్నాపూర్, ముత్తంగి, రుద్రారం, కంది ప్రాంతాల్లో ఫ్లైఓవర్లను నిర్మించనున్నట్టు తెలుస్తోంది. ఈ రోడ్డు విస్తరణ పనులను రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నట్టు సమాచారం. నగరంలో ప్రస్తుతం రోడ్డు విస్తరణకు వీలుగా రోడ్డు పక్కన 60 మీటర్ల స్థలం చాలావరకు అందుబాటులో ఉండగా.. కొన్ని ప్రాంతాల్లో నిర్మాణాలు తీసేయాల్సి ఉంది. అయితే.. బీహెచ్ఈఎల్ దాటిన తర్వాత మాత్రం చాలా ప్రాంతాల్లో నిర్మాణాలు ఉండటంతో వాటిని తొలగించటం ఇప్పుడు అధికారులకు పెద్ద టాస్క్‌గా మారింది.

# ఖర్గేకు స్వల్ప అస్వస్థత..





**నమస్తే హైదరాబాద్ :** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదివారంనాడు స్వల్ప అస్వస్థతకు గురైయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు ఫోన్ చేసి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేశారు. జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఓ సభలో ప్రసంగిస్తున్న సమయంలో ఖర్గే సొమ్మసిల్లిపోయారు. సభా వేదికపై ఆయన పక్కనే ఉన్న భద్రతా సిబ్బంది, పార్టీ నేతలు ఆయన్ను పట్టుకుని నీళ్లు తాగించారు. ఆ తర్వాత కోలుకున్న ఖర్గే తన ప్రసంగాన్ని 2లో

# వాళ్లందరికీ వడ్డీ లేని రుణాలు, వాక్ టు వర్క్ పద్ధతిలో ఉపాధి..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చే క్రమంలో రేవంత్ రెడ్డి సర్కార్ తలపెట్టిన మూసీ సుందరీకరణ కార్యక్రమంపై ఇప్పుడు సర్వత్రా ఆందోళనలు, ఆపోహలు చుట్టుముట్టాయి. ప్రజల్లో నెలకొన్న ఆందోళనలు, అపోహలను నివృత్తి చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా.. 2లో


# త్వరలోనే కొత్త చట్టం..



**నమస్తే హైదరాబాద్ :** ప్రస్తుతం హైదరాబాద్‌లో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలను నేలమట్టం చేసే పనిని హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి సర్కార్ చేపట్టగా.. దాని స్ఫూర్తితోనే రాష్ట్రవ్యాప్తంగా సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తమయ్యారు. అయితే.. ఈ హైడ్రా కూల్చివేతలపై మొదట్లో మంచి రెస్పాన్సే రాగా.. ఇప్పుడు తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇలాంటి సమయంలో.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం (సెప్టెంబర్ 29న) రోజున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తహసీల్దార్లతో మంత్రి పొంగులేటి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. తహసీల్దార్లకు కీలక ఆదేశాలు ఇచ్చారు మంత్రి. సామాన్యులకు మేలు జరిగేలా రాష్ట్ర రెవెన్యూ శాఖను సమూలంగా ప్రక్షాళన చేస్తామని మంత్రి పొంగులేటి చెప్పుకొచ్చారు. ఎమ్మార్వోల బదిలీ మీద కూడా అతి త్వరలోనే సమీక్ష చేసి.. నిర్ణయం తీసుకుంటామన్నారు. మరోవైపు.. తహసీల్దార్లపై కేసుల విషయంలో కలెక్టర్ల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేసారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందన్న మంత్రి.. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో రైతులు అనేక ఇబ్బందులు పడినట్టుగా గుర్తుచేశారు. అయితే.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత.. ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. 2లో

# మరో మైలురాయిని చేరుకోనున్న ప్రధాని మోదీ 'మన్ కీ బాత్'..

**నమస్తే హైదరాబాద్ :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రతినెలా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'మన్ కీ బాత్' రేడియో ప్రోగ్రామ్.. మరో మైలురాయిని అందుకోనుంది. 2014లో ప్రారంభమైన మన్ కీ బాత్ ప్రోగ్రామ్ మూడు రోజుల్లో దశాబ్దంలోకి అడుగుపెట్టనుంది.. ఇవాళ 114వ ఎపిసోడ్ ప్రాసారం కానుంది. మోదీ రేడియో ద్వారా ప్రజలతో పంచుకునే ఈ ప్రోగ్రామ్ కు ఎంతగానో ప్రాముఖ్యత ఉంది.. 'మన్ కీ బాత్' రేడియో ప్రోగ్రామ్ ప్రారంభమై.. 9 సంవత్సరాలు పూర్తయి.. 10 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా.. ఈ ప్రత్యేకమైన రోజును పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్ చేశారు. నేటి చ%మీుఅఖఅదీుఖ్% ప్రత్యేకమైనది.. ఈ ఐకానిక్ ప్రోగ్రామ్ పదేళ్లలోకి అడుగుపెట్టడాని సూచిస్తుంది. ఈరోజు ఉదయం 11 గంటలకు ట్యూన్ చేయండి!.. అంటూ ట్వీట్ లో పేర్కొన్నారు. మొదటిసారిగా ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత.. 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని 2014 అక్టోబర్ 3వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. అప్పటినుండి ప్రధాని మోదీ మనసులోని మాటలను మన్ కి బాత్ కార్యక్రమం ద్వారా ప్రతి నెల చివరి ఆదివారం ఉదయం 11 గంటలకు ఆల్ ఇండియా రేడియోలో ప్రసారం చేస్తున్నారు.ప్రతీనెల చివరి ఆదివారం ప్రసారమయ్యే మోదీ 'మన్ కీ బాత్' ప్రోగ్రాం జనబాహుళ్యానికి ఎంతగానో దగ్గరైంది. దేశ ప్రజలతో మమేకం కావాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా ప్రధాని ప్రజలతో పలు విషయాలపై ముచ్చటిస్తారు.



దేశంలోని మారుమూల ప్రాంతాల్లో జరిగే అంశాలపై కూడా ప్రస్తావిస్తుంటారు. ఆ నెలలో జరిగిన అంశాలు, వివిధ రంగాల్లో భారతీయులు సాధించిన విజయాలు సహా అనేక విషయాలను ప్రధాని మోదీ ప్రజలతో పంచుకుంటూ వస్తున్నారు. మోదీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ 'మన్ కీ బాత్' రేడియో ప్రోగ్రామ్.. ఇవ్వాల్టితో పదో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆయన ఏం మాట్లాడుతారనేది ఆసక్తికరంగా మారింది.

# హైడ్రా కూల్చివేతలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కామెంట్లు



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలను రక్షించటమే లక్ష్యంగా ఆక్రమణలపై హైడ్రా బుల్డోజర్లు దండెత్తుతున్నాయి. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లతో పాటు ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను నిర్ధాక్షిణ్యంగా కూల్చేస్తున్నారు. ఈ క్రమంలో.. కొన్ని ప్రాంతాల్లో సామాన్యులు నిర్మించుకున్న కట్టడాలు కూడా ఈ బుల్డోజర్ ఆపరేషన్‌లో నేలమట్టం అవుతున్నాయి. అయితే.. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున కూల్చివేతలు చేపట్టిన హైడ్రాపై.. మొదట్లో అభినందించినవారే ఇప్పుడు తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తుండటం గమనార్హం. అందుకు కారణం.. సామాన్యులపైకి బుల్డోజర్లను ఎక్కుపెట్టటమే. ఈ క్రమంలో.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేయటం సంచలనంగా మారింది. 2లో

# ట్రాన్స్‌జెండర్లకు రేవంత్ సర్కార్ మరో శుభవార్త..

**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలోని ట్రాన్స్ జెండర్లకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వరుసగా గుడ్ న్యూస్‌లు వినిపిస్తోంది. సమాజంలో ట్రాన్స్ జెండర్లు కూడా అందరిగా గౌరవప్రదంగా జీవించేందుకు వీలుగా పలు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే.. హైదరాబాద్‌లో ట్రాఫిక్ వాలంటీర్లుగా ట్రాన్స్ జెండర్లను తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా.. ఇప్పుడు.. వారి ఆరోగ్య సమస్యలకు వైద్య సేవలు అందించేందుకు మైత్రి క్లినిక్ పేరుతో.. ప్రత్యేక కార్యక్రమానికి 2లో

# పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య చరిత్రతో సినిమా-దర్శకులు సేనాపతి

**-అన్ని కుల సంఘాల కలయికతో సినిమా నిర్మాణం**

**-జిల్లా చైర్ పర్సన్ సాగంటి మంజుల**



హనుమకొండ, సెప్టెంబర్ 29 (నమస్తే హైదరాబాద్) తెలంగాణ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం అమరుడైన దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర ఆధారంగా దొడ్డి కొమురయ్య సినిమాను నిర్మిస్తున్నామని, ఆయన పోరాట ప్రతిభను ప్రపంచానికి తెలిసేలా సినిమా తీయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సినిమా దర్శకుడు సేనాపతి తెలిపారు. ఆదివారం హన్మకొండలోని డాక్టర్ జగదీష్ బాబు హాస్పిటల్లో హనుమకొండ జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం సినిమాలో నటించేందుకు గాను నటీనటులను, డ్యాన్సర్లను, గాయకులను ఎంపిక చేసే ప్రక్రియను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు సేనాపతి మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అంటూ తెలంగాణ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం తన ప్రాణాన్ని అర్పించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య చిత్రాన్ని అన్ని కుల సంఘాల సహకారంతో నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. ప్రతి జిల్లా నుండి 30మంది సహ నిర్మాతలకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణంలో భాగంగా దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణ హనుమకొండ జిల్లా కమిటీ సహ నిర్మాతల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చరిత్రను సమాజానికి తెలియజేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటి జిల్లా చైర్పర్సన్ గా సాగంటి మంజులను దర్శకుడు సేనాపతి నియమించారు. అనంతరం సాగంటి మంజుల మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కుల సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశామని, అన్ని కులాల సహజత్వాన్ని చిత్రంలో ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కో చైర్మన్ ధరావత్ రామచంద్ర నాయక్ మాట్లాడుతూ అన్ని కులాలు, మతాలను ఏకతాటిపైకి తెచ్చి దొడ్డి కొమరయ్య సినిమా తీయడమనేది ఒక చరిత్ర అన్నారు. ఈ సందర్భంగా సినిమా నిర్మాణానికి గాను సహ నిర్మాతలుగా మండలోజు కృష్ణమూర్తి, కురిమిళ్ళ శ్రీదేవి, సాయిబాబా చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రంగు రఘుపతి నేత, కో కన్వీనర్ రావుల సురేష్, శ్రీమన్నారాయణ, రహి మున్నిసా బేగం, వరంగల్ జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ టివిన్ స్వామి, జిల్లా కన్వీనర్ కె సదానందం, డాక్టర్ ఎం బ్రహ్మయ్య, కో కన్వీనర్ వి వెంకటస్వామి, శ్రీ లక్ష్మీ చౌదరి, సునీల్ గుండాల, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం దొడ్డి కొమురయ్య సినిమాలో నటించేందుకు గాను నటీ నటులను ఎంపిక చేశారు.



# అక్షర ఫౌండేషన్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మల్లెపాక రవీందర్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 29 : తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మల్లెపాక రవీందర్ అక్షర ఫౌండేషన్ రాష్ట్రస్థాయి ప్రతిభా పురస్కాల ప్రధానోత్సవం 2024 సంవత్సరానికి గాను రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. కాగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన అవార్డు కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపకులు యాస రామ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మల్లెపాక రవీందర్ మాట్లాడుతూ... నా కృషిని, పనితీరును, ప్రతి పని గుర్తించి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసిన అక్షరా ఫౌండేషన్ ఎన్జీవోస్ అసోసియేషన్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఉత్తమ ఉపాధ్యాయునికి ఎంపికైన రవీందర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకటరామనర్సమ్మ తో పాటు సహచర ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# ద్వాదశ ఆలయ అర్చక సన్మాన మహోత్సవంలో సాయి కృష్ణ శర్మకు సన్మానం



కాజీపేట సెప్టెంబర్ 29 (నమస్తే హైదరాబాద్ ) కొండగట్టు గ్రామంలో నిర్వహించిన బ్రాహ్మణ సంక్షేమ వేదిక కార్యక్రమంలో భాగంగా 12 దేవాలయాల అర్చకులకు సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం ఆలయాల పరిరక్షణ బ్రాహ్మణ సంక్షేమ విషయాలు మరియు బ్రాహ్మణ ఐక్యత కొరకు నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖమైన 12 దేవాలయాల అర్చకులకు సన్మాన కార్యక్రమాన్ని జరుపగా కాజీపేట లో గల తెలంగాణ గణపతి గా భాసిల్లుతున్న శ్వేతార్క గణపతి ఆలయ ప్రతినిధిగా వెళ్లినటువంటి ఐనవోలు సాయి కృష్ణ శర్మకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బ్రహ్మశ్రీ బంగారయ్య శర్మ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బ్రాహ్మణ సంఘం వారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి బ్రాహ్మణులు 12 దేవాలయాల నుంచి వచ్చినటువంటి అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# మురుగునీటి సమస్యను వెంటనే పరిష్కరించండి



కాజీపేట సెప్టెంబర్ 29 నమస్తే హైదరాబాద్ కాజీపేట రహమత్ నగర్ కాలనీ సందర్శించిన సిపిఐ నాయకులు. వర్షాకాలంలో మురునీటి సమస్య ఎక్కువై ఎఫ్.సి.ఐ గోదాం వారు నిర్మించిన ప్రహరీగోడ వలన కాలనీ వారు వాడిన మురుగు నీటి సమస్య ఎక్కడికక్కడే నీటి నిలువ ఉండడంవల్ల దోమలు విపరీతం స్వైర విహారం చేస్తున్నాయని, అనేక మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివలన డెంగ్యూ , మలేరియా వైరల్ ఫీవర్ మరియు స్థానిక కాలనీలో ఉన్న బోర్లలో. మురుగునీరు రావడం వలన వాడుకునేందుకు ఇబ్బంది అవుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరొకపక్క వర్షం వస్తే నీళ్లు రోడ్లమీదకు వచ్చి అదేవిధంగా పాములు కూడా వస్తున్నాయని స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ప్రజా ప్రతినిధులకు ప్రజలు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కూడా ఈ సమస్య పరిష్కారం కావడం లేదు అని వారు. ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపల్ అధికారులు చొరవ తీసుకుని పరిష్కారం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, మండల కార్యదర్శి మునగాల బిక్షపతి, మాలోత్ శంకర్ నాయక్, బొట్టు బిక్షపతి, పూర్ణచందర్, మంద సుమన్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# 181వ నిత్య పూలమాల కార్యక్రమంలో పాల్గొన్న అనిల్ రెడ్డి



ఘట్కేసర్ సెప్టెంబర్ 29 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కూడలి వద్ద ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 181వవారం నిత్య పూలమాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నమిలికొండ అనిల్ రెడ్డి (అధ్యక్షుడు, బీజేపీ, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనిల్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు భరతదేశంలో ఉన్న ప్రతి ఒక గ్రామంలో కానీ, మండలంలో కానీ, జిల్లాలో కానీ, రాష్ట్రంలో ఎక్కడైనా బాబాసాహెబ్ అంబేద్కర్ అంటే తెలియనివారు ఉండరు, అది ఆయన చేసిన పోరాట కృషి ఫలితం అని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మేకల దాస్ (అధ్యక్షులు, అంబేద్కర్ యువజన సంఘం, ఘట్కేసర్), కె.సత్యం, ఇరిటం శ్రీనివాస్ (ప్రధాన కార్యదర్శి, అంబేద్కర్ యువజన సంఘం), మీసాల రాజేష్ కుమార్ (అధ్యక్షులు, ఎస్సి సెల్, బిఆర్ఎస్, పోచారం మున్సిపాలిటీ), వెంకట్ రాళ్లబండి, అర్.సంగమేశ్వర్, కె.సుధాకర్, బి.గణేష్ గౌడ్, ఇ.జగదీష్, ఎమ్.రాములు, ఎస్.కృష్ణం రాజు, వై.వెంకటేశ్వర్ రావు, వేమూరి కళ్యాణ్ శ్రీనివాస్, టి.శ్రీరామ్, కె.సాయి, జి.ప్రవీణ్, జె.అఖిల్, జె.సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ సొసైటీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ...



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్ ) మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీలో సొసైటీ ఆఫీస్ బిల్డింగ్ ను పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అయ్యప్ప సొసైటీ ఆఫీస్ భవనాన్ని సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషకరమైన విషయమని ,ఆఫీస్ బిల్డింగ్ ను కాలనీ సంక్షేమం ,అభివృద్ధి కోసం చక్కగా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. అదేవిధంగా ఆఫీస్ భవనంలో సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు,జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా భవనం నిర్మించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కాలనీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని ,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధమని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు .ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, అయ్యప్ప సొసైటీ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, సెక్రటరీ కేవి రావు, వైస్ ప్రెసిడెంట్ డి వి రత్నం, ట్రెజరర్ ప్రసాద్, ట్రెజరర్ తిరుపతి రాజు, కమిటీ మెంబర్లు భవాని, పద్మజ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# దాతల సహకారంతో నిర్మించిన భూగర్భ డ్రైనేజీ ని ప్రారంభించిన కొండల్ రెడ్డి



పోచారం సెప్టెంబర్ 29 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ, సాయి గణేష్ నగర్ కాలనీ లో దాదాపు 45 మీటర్ల భూగర్భ డ్రైనేజీ అంచనా వ్యయం 1,20,000 రూపాయలు, దాతల సాయంతో నిర్మించిన డ్రైనేజీని ప్రారంభించిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధిలో దాతల సహకారం ప్రశంసనీయమని అన్నారు. అనంతరం దాతలు అయినటువంటి వెంకట్ రెడ్డి,నరేష్, ప్రశాంత్, నాగమల్లు, సాయికుమార్, ఆనంద్ లను కొండల్ రెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నల్లా వెల్లి శేఖర్ ముదిరాజ్, కృష్ణా నాయక్, భారత్,శ్రీను, బుచ్చి రెడ్డి, కరుణాకర్, కొండల్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అజీర్తి సమస్యలకు అసలు కారణం అదే..



కడుపు ఆరోగ్యం బాగా లేకుంటే మూడ్ కూడా బాగోదు. జీర్ణకోశ రుగ్మతల కారణంగా తరచూ కడుపులో నొప్పి, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. దీంతో దాదాపు ప్రతిరోజూ గ్యాస్ బర్న్ సమస్య వేధిస్తుంది అయితే, ఈ గ్యాస్-గుండె మంట ప్రధాన కారణం గతితప్పిన ఆహారపు అలవాట్లు. నిబంధనలకు విరుద్ధంగా తినడం వల్ల ఈ విధమైన లక్షణాలు కనిపించడం ప్రారంభమవుతుంది. ముఖ్యంగా నూనె-మసాలా ఆహారం, ఫాస్ట్ ఫుడ్, శీతల పానీయాలు ఎక్కువగా తీసుకుంటే జీర్ణ రుగ్మత సమస్య అంత తేలికగా వదిలిపోదు. అజీర్తి సమస్య రాకుండా ఉండాలంటే ఆహార అలవాట్లు మార్చుకోవాలి. కానీ చాలామందికి ఇంట్లో తయారుచేసిన ఆహారం తిన్న తర్వాత కూడా ఇదే విధమైన జీర్ణ సమస్యలతో బాధపడుతుంటారు. కాబట్టి ఆహారంతో పాటు, జీవనశైలిని కూడా మార్చుకోవాలి. అజీర్తిని నివారించడానికి ఇక్కడ కొన్ని ఆయుర్వేద చిట్కాలు ఉన్నాయి. వీటిని ఫాలో అయితే కడుపు సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది.మధ్యాహ్నం తర్వాత ఫాస్ట్ ఫుడ్ తినకూడదు

కొన్నిసార్లు రుచికరమైన, ఫాస్ట్ ఫుడ్ కనిపిస్తే తినకుండా ఉండలేరు. అది పిజ్జా అయినా, బిర్యానీ అయినా.. వీటిని మధ్యాహ్నం భోజనంలో అస్సలు తీసుకోకూడదు. ఇటువంటి భారీ, కొవ్వు పదార్థాలను మధ్యాహ్నం, రాత్రి సమయంలో తీసుకోవడం పూర్తిగా నివారించాలి. ఈ అలవాటు మార్చుకుంటే దాదాపు సగం జీర్ణ సమస్యలను దూరం చేసుకోవచ్చు. అలాగే బరువు కూడా అదుపులో ఉంటుంది.

రోజూ వాకింగ్ చేయాలి

బద్ధకంగా జీవించడం వల్ల జీర్ణ సమస్యలను నివారించలేం. మధ్యాహ్నం అయినా, రాత్రి అయినా భోజనం చేసి పడుకోవడం మంచి అలవాటు కాదు. బదులుగా భోజనం తర్వాత 30 నిమిషాలు నడవడం అలవాటు చేసుకోవాలి. ఇలా చేస్తే ఆహారం త్వరగా జీర్ణం అవుతుంది. అలాగే అనేక వ్యాధుల ప్రమాదాన్ని నివారించవచ్చు.తగినంత నిద్ర

తగినంత నిద్ర లేకపోతే గ్యాస్, గుండెల్లో మంట సమస్యలు పెరుగుతాయి. అంతేకాకుండా మధుమేహం, స్థూలకాయం, డిప్రెషన్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. రాత్రి పూట కనీసం 7-8 గంటల నిద్ర తప్పనిసరి.

# నటి ఇంద్రజ ఫ్యామిలీని చూశారా?



సీనియర్ నటి ఇంద్రజ గురించి తెలుగు ఆడియెన్స్‌కు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. 90లలో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిందామె. స్టార్ హీరోల సరసన సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. తన అందం, అభినయంతో తెలుగు సినిమా ఇండస్ట్రీలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది. అయితే హీరోయిన్ గా కెరీర్ పీక్స్ లో ఉండగానే పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమైంది. పిల్లలు, కుటుంబ బాధ్యతలతో బిజీ అయిపోయింది. అయితే చాలా మంది హీరోయిన్ల లాగానే సెకెండ్ ఇన్నింగ్స్ ప్రారంభించింది. స్టార్ హీరోలకు తల్లిగా, అత్తగా నటిస్తూ మెప్పిస్తోంది. అలాగే టీవీ షోలకు జడ్జిగా వ్యవహరిస్తూ బుల్లితెర ప్రేక్షకులను కూడా ఎంటర్ టైన్ చేస్తోందీ అందాల తార. ఇటీవల ఇంద్రజ ప్రధాన పాత్రలో నటించిన మారుతీ నగర్ సుబ్రమణ్యం సూపర్ హిట్ గా నిలిచింది. అలాగే టీవీ షోలతో ప్రస్తుతం ఫుల్ బిజీగా ఉంటోందీ అందాల తార. సినిమాల సంగతి పక్కన పెడితే.. ఇంద్రజ ఫ్యామిలీ గురించి చాలా మందికి తెలియదు. సోషల్ మీడియాలోనూ ఈ నటి ఫ్యామిలీ మెంబర్స్ పెద్దగా కనిపించరు. కాగా సాంప్రదాయ తమిళ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన ఇంద్రజ తమిళ టీవీ నటుడు అబ్సర్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. అయితే వీరివి వేర్వేరు మతాలు కావడంతో తల్లిదండ్రులు ఇంద్రజ పెళ్లికి అంగీకరించలేదట. దీంతో ఇంద్రజ, అబ్సర్ రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. ఈ విషయాన్ని ఇంద్రజనే ఒక ఇంటర్వ్యూలో బయట పెట్టారు.

ఇంద్రజ- అబ్సర్ దంపతులకు సారా అనే ముద్దుల కూతురు ఉంది. త్వరలోనే ఆమె కూడా సినిమా ఇండస్ట్రీలోకి వచ్చే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ప్రస్తుతం సారా సంగీతం నేర్చుకుంటోందట. కొన్ని రోజుల క్రితం తన కూతురు గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. 'నా కూతురుకు నటన కన్నా మ్యూజిక్ మీద ఎక్కువ ఆసక్తి ఉంది. భవిష్యత్ లో తను మంచి మ్యూజిక్ డైరెక్టర్ అవుతుంది' అని చెప్పుకొచ్చింది. కాగా సారా కూడా తల్లి ఇంద్రజ లాగే ఎంతో అందంగా ఉంది. దీంతో అభిమానులు, నెటిజన్లు సారాను హీరోయిన్ గా ట్రై చేయమంటున్నారు. మరి ఫ్యూచర్ లో సారా ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# తెలంగాణలో భావితరాలకు బాసట.. హైడ్రా

కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న మాదిగ



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 29: తెలంగాణ రాష్ట్ర ప్రజలారా భయపడకండి ఆలోచించండి ప్రతిపక్ష పార్టీ నాయకుల మాటలు నమ్మకండి తెలంగాణలో భావితరాలకు బాసటగా రానున్న రోజుల్లో హైడ్రా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భవితకు కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ ఇస్తుంది ప్రతి సంవత్సరం ప్రకృతి వైపరీత్యాల కారణంగా వరద బాధితులకు వేలకోట్ల నష్టం ఏర్పడుతుంది దీనికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వరద సహాయక చర్యల కోసం ఎన్ని వేల కోట్లు ఇచ్చినప్పటికీ అరకొరగా సాయం అందుతుంది దీనివల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయి .గత 60 సంవత్సరాల కాలంలో అనేక పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు అయినప్పటికీ ఆ ప్రభుత్వంలో వైఫల్యం కారణంగా నిరంతరం ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడడం జరుగుతుంది. దీనికి ముఖ్య కారణం తెలంగాణ రాష్ట్రంలో ఉండబడినటువంటి చెరువులు కుంటలను ఆక్రమించుకొని ఇండ్లు పార్కులు ఎన్కన్వెన్షన్లు నిర్మించడం వల్ల ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడుతున్నాయి దీనిని నిర్మూలించడానికి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు హైడ్రా అనే సంస్థను స్థాపించి .రాష్ట్రంలో ఉండబడిన ఉమ్మడి ఆస్తులైన చెరువులు కుంటలను భవిష్యత్ తరాలకు అందించాలన్నటువంటి లక్ష్యంతో ప్రకృతి వైపరీత్యాలను నిర్మూలించాలనే కాంక్షతో ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా పటిష్టమైన ఆలోచన విధానంతో ముందుకు వెళ్లి రాష్ట్ర అభివృద్ధిని కోరుకోవడం జరుగుతుంది కావున ప్రతిపక్ష నాయకులు గోరంతలు చేయకుండా, మేధావులు విద్యార్థి సంఘ నాయకులు ప్రజలు ఆలోచించవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో సగరులు పోటీ చేయాలి..

రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర...




నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్) నాగర్ కర్నూల్ జిల్లా సగర సంఘం ఎన్నికల సన్నాహక సమావేశం అచ్చంపేటలో ఆదివారం నిర్వహించారు. అచ్చంపేట నియోజకవర్గ సగర సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల ప్రతినిధులతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ శ్రీ మోడల ఆంజనేయులు సగర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య



అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సగర మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ఉన్న అన్ని గ్రామ కమిటీలు పటిష్టమైన నాయకత్వం జిల్లాలు రావడం కోసం మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని సూచించారు. సగర జాతి ఆర్థికంగా రాజకీయంగా ముందడుగు వేసే క్రమంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో సగరులు పోటీ చేయాలని పిలుపునిచ్చారు. మరింత సంఘటితమై ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ ఫలాలను సాధించుకోవడం కోసం ముందుకు సాగాలని సూచించారు. భవిష్యత్తు తరాల మేలుకొరకు గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంఘాలలో నాయకులు సేవ దృక్పథంతో పని చేయాలని తెలిపారు. వచ్చే నెల 6వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా సగర సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలలో ప్రతి గ్రామం నుంచి నగరులు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సన్నాహక సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మొల్ల బాబు సగర, వేముల వెంకటయ్య సగర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వివేకానంద సగర, జిల్లా మాజీ గౌరవాధ్యక్షులు భీమయ్య సగర, జిల్లా మాజీ కోశాధికారి పద్మయ సగర, జిల్లా ఎన్నికల ప్రచార కమిటీ కో కన్వీనర్లు వెంకటయ్య సగర, వెంకటేష్ సగర, పడకంటి రాజు సగర, సీనియర్ సంఘ నాయకులు సుధాకర్ సగర, గోవర్ధన్ సగర తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్‌టెల్ యూజర్లకు 3 అద్భుతమైన రీఛార్జ్ ప్లాన్స్.




టెలికాం కంపెనీ ఎయిర్‌టెల్ వినియోగదారులకు ఎన్నో గొప్ప ప్లాన్‌లను అందిస్తోంది. అదే సమయంలో మీరు ఉచిత %ఙు% యాప్‌లతో ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే ఎయిర్‌టెల్ మీ కోసం అనేక ప్లాన్‌లను తీసుకువస్తోంది. ఎయిర్‌టెల్ మూడు గొప్ప ప్రీపెయిడ్ ప్లాన్‌ల గురించి తెలుసుకుందాం. ఈ ప్లాన్‌లలో మీరు రోజుకు 3జీబీ డేటాను పొందుతారు. విశేషమేమిటంటే, ఈ ప్లాన్‌లలో 22 కంటే ఎక్కువ ఓటీటీ యాప్‌లకు కంపెనీ ఉచిత యాక్సెస్‌ను కూడా ఇస్తోంది. ఎయిర్‌టెల్ ఈ ప్లాన్‌ల గురించి వివరంగా తెలుసుకుందాం.ఎయిర్‌టెల్ రూ.409 ప్లాన్

కంపెనీ ఈ ప్లాన్ 28 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్‌లో మీరు ఇంటర్నెట్ వినియోగం కోసం ప్రతిరోజూ 2.5 జీబీ డేటాను పొందుతారు. కంపెనీ 5%+% కనెక్టివిటీ ప్రాంతంలో నివసిస్తున్న వినియోగదారులు కూడా అపరిమిత 5%+% డేటాను పొందుతారు. ప్లాన్‌లో అన్‌లిమిటెడ్ కాలింగ్ ఉంటుంది. ఇందులో, మీకు రూ. 5 టాక్‌టైమ్ కూడా లభిస్తుంది. ప్రతిరోజూ 100 ఉచిత %ూమీ%లను అందించే ఈ ప్లాన్ %ూఅతీవశ్రీ శ్‌రతీఖఎ్రాశ్రీఖఎ్రాతీవఎఙబఎ%తో వస్తుంది. దీనిలో మీరు 22 కంటే ఎక్కువ ఓటీటీ యాప్‌లకు యాక్సెస్ పొందుతారు.ఎయిర్‌టెల్ రూ. 449 ప్లాన్

28 రోజుల పాటు ఉండే ఈ ప్లాన్‌లో మీరు ప్రతిరోజూ 3%+దీ% డేటా పొందుతారు. మీరు ఎయిర్‌టెల్ 5%+% కనెక్టివిటీ ఉన్న ప్రాంతంలో నివసిస్తున్నట్లయితే, మీరు అపరిమిత 5%+% డేటాను కూడా పొందుతారు. ఈ ప్లాన్ ప్రతిరోజూ 100 ఉచిత %ూమీ%, అపరిమిత కాలింగ్‌ను కూడా అందిస్తుంది. దీనిలో మీరు 22 కంటే ఎక్కువ ఓటీటీ యాప్‌లకు యాక్సెస్‌ని అందించే %ూఅతీవశ్రీ శ్‌రతీఖఎ్రాశ్రీఖఎ్రాతీవఎఙబఎ% సబ్‌స్క్రిప్షన్ పొందుతారు.

ఎయిర్‌టెల్ రూ. 979 ప్లాన్

ఈ ఎయిర్‌టెల్ ప్లాన్ 84 రోజుల వాలిడిటీతో వస్తుంది. ఈ ప్లాన్‌లో మీరు ఇంటర్నెట్ వినియోగం కోసం ప్రతిరోజూ 2జీబీ డేటాను పొందుతారు. మీరు కంపెనీ 5%+% కనెక్టివిటీ ఉన్న ప్రాంతంలో నివసిస్తున్నట్లయితే, మీరు ఎటువంటి అదనపు ఛార్జీ లేకుండా అపరిమిత 5%+% డేటాను కూడా పొందుతారు. కంపెనీ ప్లాన్‌లో అపరిమిత కాలింగ్, రోజుకు 100 ఉచిత %ూమీ%లను కూడా అందిస్తోంది. ఇతర ప్లాన్‌ల మాదిరిగానే, ఇందులో కూడా మీరు ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ ప్లే ప్రీమియం సభ్యత్వాన్ని పొందుతారు. ఇది 22 కంటే ఎక్కువ ఓటీటీ యాప్‌లకు యాక్సెస్‌తో వస్తుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..